# జాతీయవాదం ఆవిర్భావం

1. పూర్వ సంతతికి చెందిన మానవుల సముదాయాన్ని ఏమంటారు?

– జాతి

2. యూరప్‌లో జాతీయ భావాలు ఏ శతాబ్దంలో అంకురించాయి?

– 19వ శతాబ్దం

3. భారతీయులు మొట్టమొదటగా ఏర్పర్చుకున్న రాజకీయ సంస్థ 'బ్రిటీష్ ఇండియన్ అసోసియేషన్' ను 1851లో ఎక్కడ స్థాపించారు?

– కలకత్తాలో

4. కలకత్తాలో సురేంద్రనాథ్ బెనర్జీ నెలకొల్పిన సంస్థ?

– ఇండియన్ అసోసియేషన్

5. సురేంద్రనాథ్ బెనర్జీ కలకత్తాలో నేషనల్ కాన్ఫరెన్స్‌ను ఏ సంవత్సరంలో ఏర్పాటు చేశాడు?

– 1883లో

6. భారత జాతీయ కాంగ్రెస్ మొదటి సమావేశం 1885లో ఎక్కడ జరిగింది?

– బొంబాయి

7. భారత జాతీయ కాంగ్రెస్ ఏర్పాటుకు కృషి చేసిన బ్రిటీష్ మాజీ ఉద్యోగి?

– ఎ.వో.హ్యూమ్

8. భారత జాతీయ కాంగ్రెస్ మొదటి సమావేశంలో పాల్గొన్న ప్రతినిధుల సంఖ్య?

– 72

9. భారత జాతీయ కాంగ్రెస్, మొదటి సమావేశానికి అధ్యక్షత వహించింది?

– ఉమేష్ చంద్ర బెనర్జీ

www.sakshieducation.com

10. భారత జాతీయ కాంగ్రెస్ ప్రతి సంవత్సరం ఏ నెలలో వార్షిక సమావేశాలు నిర్వహిస్తుంది?

– డిసెంబర్

11. భారత స్వాతంత్ర్యోద్యమ కాలాన్ని ఎన్ని దశలుగా విభజించారు?

– 3 దశలు. 1. 1885–1905 2. 1905–1919 3. 1919–1947

12. భారత స్వాతంత్ర్య ఉద్యమ దశలను ఏ పేర్లతో పిలుస్తారు?

– మితవాద యుగం: 1885–1905 – అతివాద యుగం: 1905–1919

– గాంధీ యుగం: 1919–1947

13. మితవాద యుగంలో కాంగ్రెస్ నాయకుల విధానాలు ఎలా ఉండేవి?

– ప్రార్థన, అభ్యర్థన, నిరసన

14. ముఖ్యమైన మితవాద కాంగ్రెస్ నాయకులు?

– మదన్ మోహన్ మాలవ్యా, గోపాలకృష్ణ గోఖలే, దాదాభాయి నౌరోజీ

15. 1905లో బెంగాల్ రాష్ట్రాన్ని విభజించిన బ్రిటీష్ గవర్నర్ జనరల్?

– లార్డ్ కర్జన్

16. బెంగాల్‌ను లార్డ్ కర్జన్ విభజించడం వెనుక గల ప్రధాన ఉద్దేశం?

– హిందూ, ముస్లింలను మతం పేరిట విభజించడం

17. బెంగాల్‌లో హిందూ, ముస్లింలు ఒకరికొకరు రాఖీలు ఎందుకు కట్టుకున్నారు?

– బెంగాల్ విభజనకు నిరసనగా

18. ఇండియన్ నేషనల్ ఆర్మీ తరపున సుభాష్ చంద్రబోస్ ఏ భారత భూభాగంలో భారతదేశ పతాకాన్ని ఎగురవేశాడు?

– అండమాన్ నికోబార్ దీవులు

19. బెంగాల్ విభజనకు వ్యతిరేకంగా ప్రారంభమైన ఉద్యమం?

– వందేమాతర ఉద్యమం

www.sakshieducation.com

20. వందేమాతర ఉద్యమ ముఖ్య లక్షణాలు?

– స్వదేశీ వస్తువులను ప్రోత్సహించడం, విదేశీ వస్తువులను బహిష్కరించడం

21. వందేమాతరం అనే దేశభక్తి గేయాన్ని రాసినవారు?

– బంకించంద్ర చటోపాధ్యాయ

22. వందేమాతర ఉద్యమంతో దేశ ఆర్థిక వ్యవస్థకు కలిగిన లాభం?

– భారతీయ పరిశ్రమలకు ప్రోత్సాహం లభించింది

23. ముఖ్యమైన అతివాద నాయకులు?

– బాలగంగాధర్ తిలక్, లాలా లజపతిరాయ్, బిపిన్ చంద్రపాల్

24.1906లో ముస్లింలీగ్ ఏర్పాటుకు ప్రోత్సాహమిచ్చిన బ్రిటీష్ అధికారి?

– లార్డ్ మింటో

25. 1909 సంవత్సరంలో చేసిన చట్టానికి మరో పేరు?

– మింటో–మార్లే సంస్కరణలు

26. ముస్లింలకు ప్రత్యేక నియోజకవర్గాలు ఏర్పాటు చేసిన చట్టం?

– 1909 మింటో–మార్లే చట్టం

27. బెంగాల్ విభజనను ఏ సంవత్సరంలో రద్దు చేశారు?

– 1911

28. బెంగాల్ విభజన రద్దును ప్రకటించినవారు?

– ఇంగ్లాండ్ రాజు 5వ జార్జ్

29. బ్రిటీష్ ఇండియా రాజధాని కలకత్తా నుంచి ఢిల్లీకి ఏ సంవత్సరంలో మార్చారు?

– 1911

30. హోంరూల్ అంటే?

– స్వపరిపాలన

www.sakshieducation.com

31. అనిబీసెంట్ (ఐర్లాండ్) స్థాపించిన సంస్థ?

– హోంరూల్ లీగ్

32. అనిబీసెంట్ భారతదేశానికి ఎందుకు వచ్చింది?

– దివ్యజ్ఞాన సమాజం గురించి ప్రచారం చేయడానికి

33. పూణెలో హోంరూల్ లీగ్‌ను స్థాపించినవారు?

– బాలగంగాధర్ తిలక్

34. ఏ ఉద్యమకాలంలో బాలగంగాధర్ తిలక్ 'స్వరాజ్యం నా జన్మహక్కు' అని నినదించారు?

– హోంరూల్ ఉద్యమం

35. భారత అతివాద ఉద్యమకారుల బాంబు దాడికి గురైన వైస్రాయ్?

– హార్డింజ్

36. 1916లో లక్నో ఒడంబడిక ఎవరి మధ్య జరిగింది?

– కాంగ్రెస్ పార్టీ, ముస్లింలీగ్

37. మొదటి ప్రపంచయుద్ధం ముగిసిన వెంటనే భారతదేశంలో క్రమంగా స్వపరిపాలన ప్రవేశపెడతామని 1917లో ప్రకటించిన బ్రిటీష్ భారత వ్యవహారాల మంత్రి?

– ఎడ్విన్ మాంటేగ్

38. గాంధీజీ దక్షిణాఫ్రికా నుంచి భారతదేశానికి ఏ సంవత్సరంలో తిరిగి వచ్చారు?

– 1915

39. నీలిమందు పండించే రైతులకు న్యాయం చేయడానికి చంపారన్ సత్యాగ్రహాన్ని గాంధీజీ ఏ సంవత్సరంలో నిర్వహించాడు?

– 1917

40. చంపారన్ జిల్లా ఏ రాష్ట్రంలో ఉంది?

– బీహార్

41. 1918 లో అహ్మదాబాద్‌లో జరిగిన పోరాటానికి గాంధీజీ ఏ ఉద్దేశంతో నాయకత్వం వహించాడు?

– నూలుమిల్లు కార్మికుల కూలీల పెంపు కోసం

42. గుజరాత్‌లోని ఏ ప్రాంతంలో శిస్తు వసూలు నిలిపివేయాలని గాంధీజీ ఆధ్వర్యంలో పోరాటం జరిగింది?

– కైరా

43. సత్యాగ్రహం అంటే?

– నిజాన్ని అంటిపెట్టుకొని ఉండటం

44. గాంధీజీ ఉద్దేశంలో బలవంతుల ఆయుధం?

– సత్యాగ్రహం

45. బ్రిటీష్ వారు ప్రవేశపెట్టిన రౌలత్ చట్టం (1919) సారాంశం?

– ఎవరినైనా, ఏ కారణం లేకుండా, ఎంతకాలమైనా జైలులో పెట్టే అధికారం బ్రిటీష్ అధికారులకు ఇవ్వడం

46. రౌలత్ చట్టాలను నల్లచట్టమని నిరసించిన భారతీయులు ఏ రోజున దేశవ్యాప్తంగా జాతిని అవమానించిన దినంగా జరుపుకున్నారు?

– 1919 ఏప్రిల్ 6

47. జలియన్ వాలా బాగ్ దురంతం ఏ రోజున జరిగింది?

– 1919 ఏప్రిల్ 13

48. జలియన్ వాలాబాగ్ మైదానం ఎక్కడ వుంది?

– పంజాబ్‌లోని అమృత్‌సర్

49. జలియన్ వాలాబాగ్‌లో నిరసన కారులు ఎందుకు సమావేశమయ్యారు?

– రౌలత్ చట్టం, సత్యపాల్ సైపుద్దీన్ కిచ్లూల అరెస్ట్‌లకు నిరసనగా

50. జలియన్ వాలాబాగ్ కాల్పులకు కారణమైన బ్రిటీష్ అధికారి?

– జనరల్ ఓ డయ్యర్

51. రవీంద్రనాథ్ ఠాగూర్ తనకు బ్రిటీష్ వారిచ్చిన బిరుదును ఎందుకు త్యజించాడు?

– జలియన్ వాలా బాగ్ కాల్పులకు నిరసనగా

52. 1919లో భారత జాతీయ కాంగ్రెస్ వార్షిక సమావేశం ఎక్కడ జరిగింది?

– అమృత్‌సర్

53. 'ఆల్ ఇండియా ఖిలాఫత్ డే' ను ఏ రోజున జరుపుకునేవారు?

– అక్టోబర్ 17

54. భారతదేశంలో ఖిలాఫత్ ఉద్యమం ప్రారంభమవడానికి కారణం?

– టర్కీ సుల్తాన్ 'ఖలీఫా' పదవిని బ్రిటీష్‌వారు రద్దు చేయడం

55. ఏ ఉద్యమంలో భాగంగా గాంధీజీ బ్రిటీష్ వారు ఇచ్చిన కైజర్-ఎ-హింద్ బిరుదును త్యజించాడు?

– ఖిలాఫత్ ఉద్యమం

56. మోప్లాలు ఎక్కడ తిరుగుబాటు చేశారు?

– కేరళ

57. సహాయ నిరాకరణోద్యమం జరిగిన కాలం?

– 1920-22

58. గాంధీ సహాయ నిరాకరణోద్యమాన్ని అర్ధాంతరంగా నిలిపి వేయడానికి కారణం?

– చౌరీచౌరా సంఘటన (ఉత్తరప్రదేశ్)

59. చౌరీచౌరా సంఘటన ఏ రోజున జరిగింది?

– 1922 ఫిబ్రవరి 5

60. 1919 భారత కౌన్సిళ్ళ చట్టాన్ని ఏమని పిలుస్తారు?

– మాంటేగ్-చెమ్స్‌ఫర్డ్ సంస్కరణలు

61. స్వరాజ్యపార్టీ ఏ సంవత్సరంలో ఏర్పడింది?

– 1923

62. స్వరాజ్యపార్టీని ఎవరు స్థాపించారు?

– మోతిలాల్ నెహ్రూ, చిత్తరంజన్ దాస్

63. రాష్ట్రాల్లో ద్వంద్వ ప్రభుత్వాన్ని ఏ చట్టం ద్వారా ఏర్పాటు చేశారు?

– 1919 చట్టం

64. సహాయ నిరాకరణోద్యమం ఆగిపోయినా శాసనసభా బహిష్కారం కొనసాగాలని ప్రతిపాదించినవారు?

– రాజగోపాలచారి

65. స్వరాజ్య పార్టీ శాసనసభకు పోటీచేయడానికి అనుమతినిచ్చిన కాంగ్రెస్ ప్రత్యేక సమావేశం ఢిల్లీలో జరిగింది. దీనికి అధ్యక్షత వహించినవారు?

– అబుల్ కలామ్ ఆజాద్

66. హిందూస్థాన్ రిపబ్లికన్ అసోసియేషన్‌ను స్థాపించినవారు?

– సచిన్ సన్యాల్, జోగేష్ చటర్జీ

67. కాకోరి కుట్రకేసులో అరెస్ట్ అయినవారు?

– రాంప్రసాద్ బిస్మిల్

68. హిందూస్థాన్ రిపబ్లికన్ ఆర్మీ ఏ సంవత్సరంలో ఏర్పడింది?

– 1928

69. సైమన్ కమీషన్ లాహోర్‌కు వచ్చినప్పుడు జరిపిన నిరసనకు నాయకత్వం వహించినవారు?

– లాలా లజపతిరాయ్

www.sakshieducation.com

70. సైమన్ గోబ్యాక్ నిరసనోద్యమంతో బ్రిటీష్ పోలీసుల లాఠీ దెబ్బలకు మరణించిన భారత జాతీయ నాయకుడు?

– లాలా లజపతిరాయ్

71. లాలా లజపతిరాయ్ మరణానికి కారణమైన సాండర్స్ అనే పోలీస్ అధికారిని చంపిన విప్లవకారుడు?

– భగత్ సింగ్

72. సైమన్ గోబ్యాక్ నిరసనోద్యమం జరిగిన సంవత్సరం?

– 1928

73. లాహోర్ కుట్రకేసు దేనికి సంబంధించింది?

– భగత్ సింగ్ సాండర్స్‌ను చంపడం

74. న్యూఢిల్లీ అసెంబ్లీలో ఏ రోజున భగత్‌సింగ్, బతుకేశ్వర్‌దత్‌లు బాంబులు విసిరారు?

– 1929 ఏప్రిల్ 8

75. న్యూఢిల్లీ అసెంబ్లీలో భగత్‌సింగ్ చేసిన నినాదం?

– ఇంక్విలాబ్ జిందాబాద్

76. సైమన్ కమీషన్ అంటే?

–1919 మాంటెగ్-చెమ్స్‌ఫర్డ్ చట్టం ప్రవేశపెట్టిన సంస్కరణల అమలును పరిశీలించి, సూచనలు చేయడానికి బ్రిటీష్ ప్రభుత్వం సైమన్ అనే అధికారి అధ్యక్షుడిగా ఒక కమీషన్ ఏర్పాటు చేసింది. అందుకే దీనిని సైమన్ కమీషన్ అంటారు.

77. భారతీయులు సైమన్ కమీషన్‌ను ఎందుకు వ్యతిరేకించారు?

– ఆ కమీషన్‌లో ఒక్క భారతీయుడికి కూడా స్థానం కల్పించకపోవడం వల్ల

78. సైమన్ కమీషన్ ఇండియాలో ఏ రోజున పర్యటన ప్రారంభించింది?

– ఫిబ్రవరి 3, 1928

79. సైమన్ కమీషన్ మొదట ఏ నగరంలో అడుగు పెట్టింది?

– ముంబయి

80. భారత జాతీయ కాంగ్రెస్ ఏ రోజున సంపూర్ణ స్వాతంత్ర తీర్మానం చేసింది?

– 1929

81. భారత జాతీయ కాంగ్రెస్ ఏ రోజున మొదటి స్వాతంత్ర దినంగా జరుపుకుంది?

– 26 జనవరి 1930

82. శాసనోల్లంఘన ఉద్యమం ఏ రోజున ప్రారంభమయింది?

– 26 జనవరి 1930

83. దండియాత్రను ప్రారంభించినవారు?

– గాంధీజీ

84. దండియాత్ర ఏ రోజున ప్రారంభమయింది?

– మార్చి 12, 1930

85. దండియాత్ర ఎక్కడి నుంచి ప్రారంభమయింది?

– సబర్మతి ఆశ్రమం (అహ్మదాబాద్)

86. దండియాత్రలో గాంధీజీతో ఎంత మంది సత్యాగ్రహులు పాల్గొన్నారు?

– 78 మంది

87. గాంధీజీ ఏ రోజున దండి గ్రామాన్ని చేరాడు?

– 1930 ఏప్రిల్ 6

88. దక్షిణ భారతదేశంలో జరిపిన ఉప్పు సత్యాగ్రహ యాత్రకు(తిరుచినాపల్లి నుంచి వేదారణ్యం) ఎవరు నాయకత్వం వహించారు?

– రాజగోపాలచారి

www.sakshieducation.com

89. వాయువ్య సరిహద్దు రాష్ట్రంలో జరిపిన శాసనోల్లంఘనోద్యమానికి నాయకత్వం వహించిన నాయకుడు?

– ఖాన్ అబ్దుల్ గఫార్‌ఖాన్

90. బ్రిటిష ప్రభుత్వం రౌండ్ టేబుల్ సమావేశాన్ని ఎక్కడ ఏర్పాటు చేసింది?

– లండన్

91. మొదటి రౌండ్ టేబుల్ సమావేశం ఎప్పుడు జరిగింది?

– నవంబర్ 1930

92. బ్రిటిష ప్రభుత్వం రౌండ్ టేబుల్ సమావేశాలను ఎందుకు ఏర్పాటు చేసింది?

– సైమన్ కమీషన్ సూచించిన సంస్కరణలు ప్రవేశపెట్టే విషయం పరిశీలించడానికి

93. మొదటి రౌండ్ టేబుల్ సమావేశం విఫలమవ్వడానికి కారణం?

– భారత జాతీయ కాంగ్రెస్‌వారు హాజరుకాకపోవడం వల్ల

94. రెండో రౌండ్ టేబుల్ సమావేశానికి(1931) హాజరయ్యేట్లు కాంగ్రెస్ వారిని ఒప్పించేందుకు బ్రిటిష ప్రభుత్వం ఎవరికి బాధ్యతలు అప్పగించింది?

– వైస్రాయ్ లార్డ్ ఇర్విన్

95. గాంధీ-ఇర్విన్ ఒప్పందం ఏ సంవత్సరంలో జరిగింది?

– 1931

96. రెండో రౌండ్ టేబుల్ సమావేశానికి కాంగ్రెస్ తరపున హాజరయిన నాయకుడు?

– గాంధీజీ

97. రెండో రౌండ్ టేబుల్ సమావేశం ఏ రోజున జరిగింది?

– సెప్టెంబర్ 7, 1931

98. గాంధీ ఇర్విన్ ఒప్పందం ఏమిటి?

– గాంధీ అనుచరులను జైలు నుంచి విడుదల చేయడం, శాసనోల్లంఘనోద్యమం ఆపడం, రెండో రౌండ్

టేబుల్ సమావేశాల్లో కాంగ్రెస్‌వారు పాల్గొనడం

99. మూడో రౌండ్ టేబుల్ సమావేశం ఏ రోజున జరిగింది?

– నవంబర్ 17, 1932

100. మూడు రౌండ్ టేబుల్ సమావేశాల్లో కాంగ్రెస్ పాల్గొన్న సమావేశాలు ఏవి?

– రెండో రౌండ్ టేబుల్ సమావేశం మాత్రమే

101. ఏ సంవత్సరంలో జరిగిన కాగ్రెస్ సమావేశం వయోజన ఓటింగ్ ద్వారా రాజ్యాంగ సభను ఏర్పాటు చేయాలని సూచించింది?

– 1934

102. హిందూ మహాసభ ఏ సంవత్సరంలో ఏర్పడింది?

– 1915

103. సిక్కులకు ఏ సంవత్సరంలో ప్రత్యేక నియోజక వర్గాలు ఏర్పడ్డాయి?

– 1932

104. భారత స్వాతంత్రోద్యమ కాలంలో వెనుకబడిన వర్గాల అభ్యున్నతి కోసం ఉద్యమించిన నాయకుల్లో మొదటివాడు?

– బి.ఆర్. అంబేద్కర్

105. అస్పృశ్యతా నివారణ సంఘాన్ని స్థాపించినవారు?

– గాంధీజీ

106. అస్పృశ్యులను హరిజనులు (భగవంతుని ప్రజలు) గా మొదట పిలిచినవాడు?

– గాంధీజీ

107. హరిజన్ అనే పత్రికను నడిపినవాడు?

– గాంధీజీ

108. కాంగ్రెస్‌లో భాగంగా పనిచేసిన కాంగ్రెస్ సోషలిస్ట్ పార్టీ (1934) ను స్థాపించినవాడు?

– జవహర్‌లాల్ నెహ్రూ

109. శాసనోల్లంఘనోద్యమం ఏ సంవత్సరం వరకు జరిగింది?

– 1934

110. బ్రస్సెల్స్ (బెల్జియం) పట్టణంలో 1927లో జరిగిన 'అణచివేతకు గురైన జాతుల మహాసభ' కు భారత్ నుంచి హాజరైన భారత జాతీయ కాంగ్రెస్ నాయకుడు?

– జవహర్‌లాల్ నెహ్రూ

111. ముస్సోలిని (ఇటలీ) ఆహ్వానాన్ని తిరస్కరించిన మన జాతీయ నాయకుడు?

– జవహర్‌లాల్ నెహ్రూ

112. 'ఆల్ ఇండియా స్టేట్స్ పీపుల్స్ కాన్ఫరెన్స్' అనే సంస్థకు మొదటి సెక్రటరీగా ఎన్నికైనవారు?

– బల్వంత్‌రాయ్ మెహతా

113. 1939లో ఆల్ఇండియా స్టేట్స్ పీపుల్స్ కాన్ఫరెన్స్ ప్రెసిడెంట్‌గా ఎన్నికైనవారు?

– జవహర్‌లాల్ నెహ్రూ

114. గాంధీజీ రూపొందించిన నూతన విద్యా విధానాన్ని ఏమని పిలుస్తారు?

– బేసిక్ విద్య

115. స్వాతంత్ర్యం రాకముందు ఏ రాష్ట్రంలో నిర్బంధ ప్రాథమిక విద్యను ప్రవేశపెట్టారు?

– సింధు రాష్ట్రం

116. 1940లో రామ్‌ఘర్‌లో జరిగిన కాగ్రెస్ సమావేశంలో వ్యక్తిగత సత్యాగ్రహాలు చేపట్టాలని నిర్ణయించారు. ఆసమావేశానికి అధ్యక్షత వహించినవారు?

– మౌలానా అబుల్ కలాం ఆజాద్

117. కాంగ్రెస్‌వారు వ్యక్తిగత సత్యాగ్రహాలను ఎప్పుడు చేపట్టారు?

– అక్టోబర్ 1940

118. వ్యక్తిగత సత్యాగ్రహం గావించిన మొదటివాడు?

– ఆచార్య వినోభభావే

119. అమెరికాలోని పెర్ల్ హార్బర్‌పై దాడి చేసిన దేశం?

– జపాన్

120. రెండో ప్రపంచ యుద్ధంలో భారతీయులను సహాయం చేయమనడానికి బ్రిటిషు ప్రభుత్వం ఇండియాకు ఎవరిని పంపించింది?

– సర్‌స్టాఫర్డ్ క్రిప్స్ (బ్రిటిషు మంత్రి)

121. గాంధీజీ క్విట్ ఇండియా ఉద్యమంలో భాగంగా ఇచ్చిన నినాదం?

– సాధించు లేదా మరణించు (Do or Die)

122. ఇండియన్ నేషనల్ ఆర్మీకి మరోపేరు?

– ఆజాద్ హింద్ ఫౌజ్

123. విదేశాల్లో ఉన్న భారతీయులతో ఏర్పడిన 'ఇండియన్ ఇండిపెండెన్స్ లీగ్' బ్యాంకాక్ సమావేశానికి ఆహ్వానించబడిన మన జాతీయ నాయకుడు?

– సుభాష్ చంద్రబోస్

124. ఇండియన్ నేషనల్ ఆర్మీని ఏర్పాటు చేసిన లీగ్?

– ఇండియన్ ఇండిపెండెన్స్ లీగ్

125. సుభాష్ చంద్రబోస్ సింగపూర్‌లో భారతదేశ తాత్కాలిక ప్రభుత్వాన్ని ఏ రోజున ఏర్పాటు చేశారు?

– అక్టోబర్ 21, 1943

www.sakshieducation.com